



'సెపక్‌తక్రా' పోటీలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి జేఎన్‌ఎస్‌లో జాతీయ స్థాయి క్రీడలు
- 28 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరు

5 జేఎన్‌ఎస్‌లో సిద్ధమవుతున్న జాతీయస్థాయి సెపక్‌తక్రా క్రీడా కోర్టు

పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయ సేకరణ

- ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్ రూరల్, జనవరి9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పోలీస్ అధికారుల సేవలపై ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ పోలీస్ సిటిజెన్ ఫీడ్‌బ్యాక్ పోస్టర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ జితేందర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ సేవలపై జిల్లా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు తమ అభిప్రాయాలను క్యూఆర్ కోడ్‌ను స్కాన్‌చేసి లింక్‌ను https://qr.meqr.com ఓపెన్ చేసి అందులో తెలుపబడిన విధంగా ఫిర్యాదులు, ఎఫ్ఐఆర్, ఇ-చాలాన్, పాస్‌పోర్ట్ ధ్రువీకరణ, ఇతర అంశాలపై ప్రజలు తమ అభిప్రాయాలను తెలపాలన్నారు. ప్రజల అభిప్రాయాలు తమకు ఎంతో విలువైనవని చెప్పారు. సైబర్‌క్రైమ్ డీఎస్పీ శ్రీనివాస్, ఐటీసెల్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్ఐ భాస్కర్, సోములు, సిబ్బంది శ్రీధర్, ఉపేందర్ పాల్గొన్నారు.

పండుగకు వెళ్లేవారు జాగ్రత్తలు పాటించాలి..

జిల్లాలోని వివిధ గ్రామాల్లో, పట్టణాల్లోని ప్రజలు సంక్రాంతి పండుగకు ఊరికి వెళ్లేవారు.. ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు ఖరీదైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో పెట్టుకోవాలని కోరారు. ఊరికి వెళ్తున్నామన్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దన్నారు. గ్రామాల్లోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు వస్తే వారి సమాచారం పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. శివారు ప్రాంతకాలనీల్లో తాళం వేసిన ఇండ్లను అపరిచిత వ్యక్తులు పగటిపూటరెక్కీ నిర్వహించి, రాత్రి వేళల్లో చోరీకి పాల్పడుతున్నట్లు ఎస్పీ వివరించారు. అలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలనీల వారీగా గస్తీ దళాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్‌శాఖ వారికి దొంగతనాలపై అనుమానితుల సమాచారం అందించి దొంగతనాల నివారణకు సహకరించాలని అన్నారు. ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వదలుచుకునే వారు మీ సమీప పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని, లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

సన్నాలకు బోనస్ ఏదీ?





(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

సన్న ధాన్యం పండించిన రైతులకు బోనస్ టెన్షన్ పట్టుకుంది. తాము పండించిన సన్న ధాన్యాన్ని ప్రభుత్వానికి విక్రయించి నెల రోజులకు పైగా అయినా ఇస్తామన్న బోనస్ సొమ్ములు.. ఇంకా తమ ఖాతాల్లో జమ కాక పోవటంతో వారు ఆందోళన చెందుతున్నారు. వ్యక్తం అవుతుంది. ఈ వానాకాలం సీజన్‌లో సన్నధాన్యం పండించి.. ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో అమ్ముకున్న రైతులకు క్వింటాలుకు రూ.500బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. చెప్పినట్టుగానే మొదట్లో సన్న ధాన్యం అమ్మిన రైతులకు వెంటవెంటనే బ్యాంకు ఖాతాల్లో బోనస్ డబ్బులను జమ చేశారు. అయితే డిసెంబరు రెండో వారం నుంచి మాత్రం ఈ బోనస్ డబ్బులు జమ చేసే విషయంలో జాప్యం చేయడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంకా 33,958మంది రైతులు ఖాతాల్లో రూ.85.24 కోట్ల బోనస్ డబ్బుల జమకావాల్సి ఉండగా.. ఇంత పెద్దమొత్తంలో బోనస్ డబ్బులు విడుదల చేయ కుండా పౌరసరఫరాల శాఖ అధికారులు జాప్యం చేస్తుండటమేంటని రైతులు ప్రశ్నిస్తున్నారు.

సన్నాల బోనస్‌కు నిధుల కొరత

ప్రభుత్వం సన్న ధాన్యం సాగును ప్రోత్సాహిం చేందుకు బోనస్ ప్రకటించింది. క్వింటాల్ సన్నవడ్ల కు రూ.500 చొప్పున చెల్లిస్తామని ప్రకటించటంతో రైతులు భారీగా సన్నాలను సాగు చేశారు. గతం కంటే ఈసారి భారీగా సన్నాల సాగు చేయటంతో భారీగా సన్నధాన్యం దిగుబడి వచ్చింది. గ్రేడ్-ఏ రకానికి రూ.2,320, సాధారణ రకానికి రూ.2,300 ప్రభుత్వం చెల్లిస్తుండగా.. దానికి అదనంగా సన్న రకం వడ్లకు రూ.500 ఇస్తున్నారు. అయితే గత అక్టోబరు నెలలోనే సన్నాలకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామని ప్రకటించింది. రాష్ట్రం లో సాగయ్యే 33రకాల సన్న ధాన్యాలను పండించే రైతులను అందుకు అర్హులని ప్రకటించి.. ఆయా ధాన్యం రకాల జాబితాను ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో ప్రధానంగా సాంబ మసూరి, వరంగల్ సాంబ, వరంగల్ సన్నాలు, వరంగల్ వరి 1119, వరంగల్ వరి- 02 లాంటి ఓరుగల్లు బ్రాండ్ వడ్లు కూడా ఉన్నాయి. హామీ మేరకు ప్రభుత్వం డిసెంబ రు మొదటి వారం వరకు బోనస్ డబ్బులు సక్ర మంగానే రైతుల

ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు ప్రభుత్వం సన్నాలకు చెల్లించిన, చెల్లించాల్సిన బోనస్ వివరాలు

జిల్లా	రైతులు	చెల్లింపులు	అందని రైతులు	చెల్లించాల్సినవి
వరంగల్	11,000	రూ.25.15కోట్లు	14,019	రూ.32కోట్లు
హనుమకొండ	13,361	రూ.28.69కోట్లు	657	రూ.1,47కోట్లు
మహబూబాబాద్	9891	రూ.22.75కోట్లు	11,820	రూ.26.75కోట్లు
జనగామ	5,973	రూ.11.29కోట్లు	1,717	రూ.3.06కోట్లు
భూపాలపల్లి	7,700	రూ.4.36కోట్లు	4,150	రూ.8.40కోట్లు
ములుగు	3,417	రూ.14.34కోట్లు	1,595	రూ.13.56కోట్లు
మొత్తం	51,342	రూ.106.58కోట్లు	33,958	రూ.85.24కోట్లు

- అదనపు పైసల కోసం నెలరోజులకు పైగా ఎదురుచూస్తున్న రైతులు
- ఉమ్మడి జిల్లాలో 85,907మంది అర్హులుగా గుర్తింపు
- ఇప్పటి వరకు 42,440మందికి రూ.106.58కోట్ల బోనస్ జమ
- ఇంకా 33,958మందికి అందని వైనం
- తొలి విడతలో త్వరితగతిన ఖాతాల్లో వేసిన అధికారులు
- ప్రస్తుతం తీవ్ర జాప్యం.. అసంతృప్తిలో అన్నదాతలు

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అందని రూ.85.24 కోట్లు

ఖాతాలో జమ చేసింది. ఆ తరు వాత బోనస్ డబ్బుల కోసం రైతులకు నిరీక్షణ తప్పటం లేదు. నెల రోజులుగా బోనస్ డబ్బులు జమ కాకపోవటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వం వద్ద నిధుల కొరత వల్లనే సన్నాలకు బోనస్ ఇవ్వటం లేదనే చర్చ జరుగుతోంది. సన్నధాన్యం విక్రయించిన రైతుల వివరాలను నిర్వాహకు లు ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం (ఓపీఎస్)లో నమోదు చేసిన అనంతరం పౌరసరఫ రాల శాఖ మార్కెటింగ్ అధికారికి లాగిన్ పంపిస్తారు. వీటి ఆధారంగా రైతుల బ్యాంకు ఖాతాలకు మార్కెటింగ్‌శాఖ అధికారులు ఈ-కుబేర్ యాప్ ద్వారా నగదు చెల్లిస్తారు. అయితే ప్రభుత్వం వద్ద నిధుల కొరత

మిగతా 5వ పేజీలో...

బోనస్ డబ్బులు ఎప్పుడు ఇస్తారో?

సొంటిరెడ్డి మహేందర్, రైతు, ఫత్తేపురం, తొర్రూరు మండలం



వ్యవసాయ భూమిలో 28.40 క్వింటాళ్ల సన్నధాన్యం పండించా. గతేడాది నవంబరు 27 న పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్ర యించా. అందుకు గాను రూ.65,888 ప్రభుత్వ మద్దతు ధర ప్రకారం నా ఖాతాలో జమ అయింది. అయితే బోనస్ మాత్రం ఇంకా జమకాలేదు. ఆ బోనస్ కోసం ఎదురుచూస్తున్నా. ప్రభుత్వం బోనస్ ఇస్తుందనే ఆశతోనే కొనుగోలు కేంద్రంలో సన్నవడ్లను విక్రయించా. వెంట నే ప్రభుత్వం బోనస్ డబ్బులను విడుదల చేయాలి.

సహకార సంఘాల బలోపేతంతో ఆర్థికాభివృద్ధి

- కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్



టీజీవో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సహకార సంఘాల బలోపేతంతో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అన్నారు. కలెక్టరేట్‌లో జిల్లాస్థాయి సహకార అభివృద్ధి కమిటీ సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సహకార సంఘాల అభివృద్ధికి ప్రాధాన్యత కల్పిస్తూ మల్టీపర్పస్ కోఆపరేటీవ్ సొసైటీల ద్వారా క్షేత్రస్థాయిలో వ్యవసాయం, పాడిపరిశ్రమ, గీతపరిశ్రమ, స్వయం సహాయక సంఘాల అభివృద్ధి, పాలశీతల కేంద్రాలు, సొసైటీల ద్వారా జరిగే పథకాల అమలుతో మరింత అభివృద్ధి కోసం ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తూ సంఘాలను చైతన్యపరుస్తుందని చెప్పారు. సహకార సంఘాల అభివృద్ధి కోసం జాయింట్ వర్కింగ్ కమిటీని వేసి, సంబంధిత అధికారులను సభ్యులుగా చేర్చి పూర్తిస్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు వెంకటేశ్వర్లు, విజయనిర్మల, పురుషోత్తం, చంద్రశేఖర్, నర్సింహస్వామి, కిరణ్‌కుమార్, కిరణ్, రజిత పాల్గొన్నారు.

ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి..

పదో తరగతి వార్షిక ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాను మొదటిస్థానంలో నిలపాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సూచించారు. కలెక్టరేట్‌లో విద్యాశాఖ, రోడ్డు భద్రత జాతీయ మాసోత్సవాలపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుతున్న పిల్లలకు ప్రతీ సబ్జెక్టులో అర్థమయ్యే రీతిలో బోధనలు చేసి రాష్ట్రస్థాయిలో జిల్లాను మొదటిస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.బయ్యారం మండలం నామాలపాడు వద్ద అతి ప్రమాదకరంగా ఉన్న ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్‌డ్రైవ్ నిర్వహిస్తూ వాహనాల

మిగతా 6వ పేజీలో...

10 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

డోర్నకల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోదుగుగడ్డ తండా శివారుల్లో 10 క్వింటాళ్ల నల్లబెల్లం, క్వింటా పటికను పట్టుకున్నట్లు ఎస్సై వంశీధర్ గురువారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం. తండాకు చెందిన వీరేందర్, రాజు, ఉపేందర్, సుషా, ప్రవీణ్, గణేష్‌అనే ఆరుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి, మూడు ద్విచక్రవాహనాలపై నల్లబెల్లం తరలిస్తుండగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులకు తారసపడ్డారు.

అనుమానం వచ్చిన పోలీసులు వారి వాహనాలను తనిఖీ చేయగా, అందులో గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం, పటిక ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. బెల్లం రవాణాకు ఉపయోగించిన మూడు ద్విచక్రవానాలను సీజ్ చేసి, ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



గిరిజన సంక్షేమ గురుకులంలో తనిఖీ చేస్తున్న లెనిన్‌వత్సల్ టొప్పో 6

మెనూను కచ్చితంగా అమలు చేయాలి

అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో

సంక్రాంతి పండుగకు స్పెషల్ బస్సులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 10వ తేదీ నుంచి 25 వరకు మహబూబాబాద్ డిపో నుంచి హైదరాబాద్‌కు ఐదు స్పెషల్ ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుపుతున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటల నుంచి రెగ్యులర్ సర్వీస్ బస్సులతో పాటు ఈ ఐదు ఎక్స్‌ప్రెస్ స్పెషల్‌లను నడుపుతారని వివరించారు. ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం ఎంతో సురక్షితమని చెప్పారు. బస్సులను ఆదరించి సంస్థ అభ్యున్నతికి తోడ్పాటునందించాలని ఆయన కోరారు.

తొర్రూరు ఎంపీడీవో సస్పెన్షన్

- జీపీ నుంచి వ్యక్తిగత ఖాతాకు నిధులను మళ్లించినందుకు నర్సింగరావుపై కలెక్టర్ చర్యలు



సస్పెన్షన్‌కు గురైన ఎంపీడీవో నర్సింగరావు

తొర్రూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతా నుంచి ఉపాధి హామీ పథకం నిధులను తన సొంత ఖాతాలోకి జమ చేసుకున్న తొర్రూరు ఎంపీడీవో నర్సింగరావును కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ గురువారం సస్పెండ్ చేశారు. పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామ పంచాయతీ బ్యాంకు ఖాతాకు ఉపాధి హామీ పథకానికి చెందిన రూ.2 లక్షలు జమ అయ్యాయి. జీపీ అవసరాల కోసం కొంత ఖర్చు చేయగా ఈ నెల 3 వరకు సదరు ఖాతాలో రూ.1.78 లక్షలు నిలువ ఉన్నాయి. 3వ తేదీన తాను నిధులను డ్రా చేసుకునేందుకు ఎంపీడీవో నర్సింగరావు స్పెసిమెన్ (సిగ్నేచర్ ప్రొసీడింగ్ లెటర్)ను బ్యాంకులో అప్‌లోడ్ చేయించాడు. ఆ మరుసటి రోజైన ఈనెల 4న రూ.1.10లక్షలను పంచాయతీ కార్యదర్శి, ప్రత్యేక అధికారుల సంతకాలు లేకుండా గ్రామ పంచాయతీ నిధులు ఎంపీడీవో తన వ్యక్తిగత ఖాతాకు జమ చేసుకున్నారు. ఈ విషయం మండల పరిషత్ సిబ్బంది ద్వారాబయటకు పొక్కడంతో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో ఎంపీడీవో అప్రమత్తమై ఈనెల 6న సాయంత్రం ఆ నిధులను తిరిగి సదరు పంచాయతీ ఖాతాలో జమచేశారు. ఈ విషయంపై జడ్పీ సీఈవో పురుషోత్తం ఆదేశాల మేరకు పెద్దవంగర ఎంపీడీవో వేణుమాధవ్ విచారణ చేపట్టారు. ఈ విచారణ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఎంపీడీవోను సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు.

కొత్త ఎంపీడీవోగా వేణుమాధవ్



తొర్రూరు నూతన ఎంపీడీవోగా బి.వేణుమాధవ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. నిధుల అవకతవకల్లో విషయంలో గురువారం ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో నర్సింగరావునుకలెక్టర్ సస్పెండ్ చేశారు. పెద్దవంగర ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న వేణుమాధవ్‌కు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రేపటి నుంచి తొలి రాష్ట్రస్థాయి 'మోడ్రన్ కబడ్డీ' పోటీలు

- సీఎం సలహాదారుడు 'వేం' సహకారంతో నిర్వహణ
- నాలుగు మ్యాట్ మైదానాలతో డే అండ్ నైట్ మ్యాచ్‌లు
- రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యిమంది పాల్గొననున్న క్రీడాకారులు
- ప్రారంభానికి రానున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్

4



కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ (ICICI బ్యాంక్) నుండి పొందిన (సౌకర్యం) తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను జనవరి 20, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంకుకు అధికారం ఉంది. వేలం - https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. పరివర్తమైన నియమ నిబంధనల కోసం [illegible]

[illegible]

తేది: 10.01.2025
ప్రదేశము : మేడ్చల్-మల్కాజ్‌గిరి, వికారాబాద్, రంగారెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, జనగాం, వరంగల్, మహబూబాబాద్, నిర్మల్, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జగిత్యాల, మహబూబ్‌నగర్, జోగులాంబ (గద్వాల్), ఖమ్మం, నాగర్‌కర్నూల్, నారాయణపేట, వనపర్తి, కామారెడ్డి, నిజామాబాద్.

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రేమ్‌సాగర్‌రెడ్డి

రేపు, ఎల్లుండి క్రెడాయి ప్రాపర్టీ షో

క్రెడాయి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి

హనుమకొండ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ నగరంలో శని, ఆదివారాల్లో క్రెడాయి ప్రాపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు క్రెడాయి రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ప్రేమ్‌సాగర్‌రెడ్డి, ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి గురువారం తెలిపారు. హనుమకొండలోని క్రెడాయి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వరంగల్ నగరంలో క్రెడాయి సంస్థ 3వ ప్రాపర్టీ షోను హనుమకొండలోని పీజీఆర్ గార్డెన్‌లో శని, ఆదివారాల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాపర్టీ షోలో నూతనంగా ఇల్లు, విల్లాలు, అపార్ట్‌మెంట్ కొనుగోలు చేయాలనుకునే వారు, సొంతంగా ఇల్లు నిర్మించుకునే వారికి గొప్ప అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు నిర్మించుకునే వారు సౌకర్యవంతంగా ఉండేందుకు నగరంలో నిర్మిస్తున్న అన్ని అపార్ట్‌మెంట్స్ విల్లాలు, లేఔట్లను సంబంధించిన సమాచారం ప్రాపర్టీ షో ద్వారా వినియోగదారులు తెలుసుకోవచ్చన్నారు. అలాగే లోన్ సౌకర్యం కోసం వివిధ బ్యాంకులను ఒకే వేదికపైకి క్రెడాయి సంస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు.

జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. క్రెడాయి సంస్థ వినియోగదారులకు నమ్మకంగా పనిచేస్తోందని తెలిపారు. క్రెడాయి సంస్థలో ఉన్న సభ్యులు నిబంధనలకు లోబడి నాణ్యతతో నిర్మాణాలు చేపట్టి నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. సామాన్యుల నుంచి ఉన్నత వర్గాల వారు కొనుగోలు చేసుకునేలా రూ.40లక్షల నుంచి రూ.3కోట్ల వరకు అపార్ట్‌మెంట్స్, విల్లాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వరంగల్ నగరంలో ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేస్తామని ప్రకటించడంతో దేశ వ్యాప్తంగా పెట్టుబడి దారులు వరంగల్‌లో వివిధ ప్రాంతాల్లో పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్, కాజీపేట నగరాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ప్రాపర్టీ షోలో పాల్గొని ప్లాట్లు, అపార్ట్‌మెంట్లు బుక్ చేసుకున్న వారికి డిస్కౌంట్ అందించనున్నట్లు ఎర్రబెల్లి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి ఉపాధ్యక్షులు ఎన్.అమరేందర్‌రెడ్డి, ఎస్. అమరలింగేశ్వరరావు, ఎం.రవీందర్‌రెడ్డి, కార్యదర్శి జె.మదన్, జాయింట్ సెక్రటరీలు రాజిరెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, ఈసీ మెంబర్ ఎ.నాగరాజు, డీ హరిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


ఎల్కేశ్వరం రైతుల నిరసనలకు బ్రేక్

మహదేవపూర్ రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : చిన్నకాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో నిర్మిస్తున్న మెయిన్ కెనాల్ ట్రెంచ్ పనులు గురువారం ప్రశాంతంగా కొనసాగాయి. తమకు పరిహారం ఇచ్చాకే పనులు చేపట్టాలని రైతులు అడ్డుకోవడంతో పది రోజులపాటు తీవ్ర నిరసనలు తెలిపారు. ఈ క్రమంలో ఆ గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. ఎల్కేశ్వరం, బొమ్మాపూర్ రైతులతో కలెక్టర్ రాహుల్‌శర్మ బుధవారం మాట్లాడారు. త్వరలోనే సమస్యను పరిష్క రిస్తానని చెప్పడంతో రైతులు శాంతించినట్టు తెలుస్తోంది. ఎల్కేశ్వరం శివారులో ఇప్పటికే హద్దులు గుర్తింపు పూర్తవ్వగా గురువారం బొమ్మాపూర్ శివారులో ట్రెంచ్ పనులు చేపట్టారు. అయితే.. తమ పట్ల అధికారులు వ్యవహరించిన తీరుపై కొంతమంది బాధిత రైతులు మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

నేడు దేవాదాయ కమిషనర్ రాక

కాళేశ్వరాలయంలో మహా కుంభాభిషేకం, పుష్కరాలపై సమీక్ష

మహదేవపూర్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఫిబ్రవరి నెలలో జరిగే మహా కుంభాభిషేకం, మేలో జరిగే మహా పుష్కరాల నిర్వహణపై అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్ శుక్రవారం కాళేశ్వరం రానున్నారు. ఆలయంలో మహా కుంభాభిషేకం, పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి అధికారులతో పాటు కలెక్టర్ రాహుల్‌శర్మ, తదితర శాఖల అధికారులు పాల్గొననున్నట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 1982 లో శృంగేరి పీఠాధిపతుల ఆధ్వర్యంలో మహా కుంభాభిషేకం జరిగింది. మళ్లీ ఫిబ్రవరిలో శృంగేరి పీఠాధిపతుల ఆధ్వర్యంలోనే జరుగనుంది. 43 సంవత్సరాల తర్వాత మహాకుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు కావాల్సిన ఏర్పాట్లపై సమీక్ష జరుగనుంది.



WANTED DRIVERS

★ భవానీశారా గొర్రెకుంటలో పనిచేయడానికి DCM Driver's కావలెను. సం॥ప్ర॥ 9396991649

AJW-5761

HOUSE FOR SALE

★ వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముకో గల పాత ఇల్లు 113 Sq.Yrds పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సం॥ప్ర॥ 8331888842

AJW-226410

WANTED

★ ప్రముఖ భద్రకాళి ఫర్నిచర్ శివనగర్ నందు పని చేయుటకు యువతి/యువకులు వెంటనే కావలెను. రూం సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 9246992479

AJW-14293

LEASE / RENT

★ 2000 Sq godown, 1000 Sqft Chit Funds, Boutiques, Offiices, Shutter for Shops, Medical Shop etc. Near NIT, Kazipet. Contact : 9133461141

AJW-226358

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను

★ Hunter Road, Hnk, Wgl నందు గల Show Rooms Apartments నందు పని చెయుటకు సెక్యూరిటీ గార్డ్స్ వెంటనే కావలెను. జీతం : 10,000/- , 15,000/- + ESI, EPF. సం॥ప్ర॥ 8978459111

AJW-462

TO-LET

★ దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, DNL రెసిడెన్సియల్ కమర్షియల్ షెటర్ దానిని ఆనుకొని Single Bed Room గలది అతి తక్కువ రెంట్‌తో అద్దెకు ఇవ్వబడును. కార్ పార్కింగ్ సౌకర్యం కలదు. సం॥ప్ర॥ 94407 21207

AJK-218273

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్ లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సూపర్‌వైజర్స్, అర్జెంటుగా కావలెను. జీతం :12,000/-, 14,000/- 12గం॥, 8గం॥ కలవు. సం॥ప్ర॥ 9000463426,

AJW-226351

CHANGE OF NAME

★ I, MAHAVEER RAVAKA, S/o. RUP CHAND JAIN RAVUKA (Old Name), H.No: 7-11, Garala Village, Garala Mandal, Mahabubabad District, Telangana State Pin Code : 507210. I, Have Changed my Name as RAVUKA MAHAVEER PRASAD JAIN, S/o. RUP CHAND JAIN RAVUKA (New Name) for all future purposes.

AJW-226051

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడిటి

3+2 స్కీం కలదు

గ్రంథాలయం ఏర్పాటు కలేనా ?

» పాత భవనాన్ని కూల్చారు.. నిర్మాణం మరిచారు » లైబ్రరీ కోసం కురవి పాఠకుల ఎదురుచూపు


కురవిలో పాత గ్రంథాలయం కూల్చివేసిన స్థలం



ప్రస్తుతం ఓ చిన్న గదిలో నిర్వహిస్తున్న గ్రంథాలయం

కురవి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : విద్యావంతులు అధికంగా ఉన్న కురవిలో గ్రంథాలయ నిర్మాణం కలగానే మిగిలిపోయింది. చారిత్రక నేపథ్యం ఉండి పెద్ద మండల కేంద్రమైన కురవిలో ప్రస్తుతం గ్రంథాలయం ఓ చిన్న గదిలో నిర్వహిస్తున్నారు. నాలుగు కుర్చీలు పట్టని ఈ గదిలో కూర్చోవడానికి వీలులేక, ఇరుకు గది సరిపోక విద్యార్థులు, యువత ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఉద్యోగ అవకాశాల కోసం నోటిఫికేషన్లు వస్తున్న సమయంలో గ్రంథాలయం లేక చదువుకునేందుకు యువత ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. కురవిలో గ్రంథాలయ నిర్మాణం మాత్రం ఏళ్లుగా హామీగానే నిలిచిపోయింది.

గ్రంథాలయం కోసం ఉద్యమం

కురవి గ్రంథాలయాన్ని శాఖా గ్రంథాలయంగా మార్చి, భవనం నిర్మించాలని ఎనిమిదేళ్ల క్రితం ఉజ్వల గ్రాడ్యుయేట్ ఆధ్వర్యంలో గ్రంథాలయ ఉద్యమం చేశారు. యువత డిమాండ్‌కు అనుగుణంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ తన సీడీఎఫ్, ప్రభుత్వం నుంచి భవన నిర్మాణానికి రూ.13 లక్షలు సైతం మంజూరు చేయించారు. అప్పుడు గ్రంథాలయ నిర్మాణం కోసం 240 గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించారు. అయితే పాత గ్రంథాలయం ఉన్న స్థలం సరిపోదనే కారణంతో నిర్మాణంలో జాప్యం కావడంతో ఆ నిధులు వెనక్కుపోయాయి.

ఉన్న భవనాన్ని కూల్చారు

20 ఏళ్లుగా నడిచిన పాత గ్రంథాలయ భవనం శిథిలావస్థకు రావడం, యువత ఉద్యమంతో శాఖా గ్రంథాలయం మంజూరైనట్లు అధికారులు ప్రకటించడంతో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని ఐదేళ్ల క్రితం కూల్చివేశారు. పాత భవనాన్ని కూల్చి ఏళ్లు గడుస్తున్నా.. కొత్త భవన నిర్మాణానికి మాత్రం అడుగులు పడటం లేదు. పెద్ద మండలమైన కురవిలో గ్రంథాలయం లేకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

స్థలం ఓ పెద్ద సమస్య

గ్రంథాలయం నిర్మాణానికి స్థలం లేకపోవడం ఒక పెద్ద సమస్యగా మారింది. నిబంధనల ప్రకారం శాఖా గ్రంథాలయానికి 300 గజాల భూమి కావాలి. ప్రస్తుత భవనం 240 గజాల్లో ఉంది. దాని వెనకాల ఓ చిన్న కరెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్‌ను వెనకకు జరిపిస్తే గ్రంథాలయ నిర్మాణం సాధ్యమవుతుంది. లేదంటే పక్కనే ఆర్టీసీ స్థలం ఉంది.. 60 గజాలు కలుపుకుని గ్రంథాలయాన్ని నిర్మించే అవకాశం ఉంది. ప్రభుత్వ భూమి లేక ఎన్నో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం ఆగిపోయి, తరలిపోయాయి. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్ స్పందించి శాఖా గ్రంథాలయ నిర్మాణానికి చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మోడల్ గ్రామంగా కొండపర్తి

» గవర్నర్ దత్తత గ్రామాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతాం

» ములుగు కలెక్టర్ దివాకర » అభివృద్ధి పనుల పరిశీలన


గ్రామ సమస్యలను తెలుసుకుంటున్న కలెక్టర్ దివాకర

మేడారం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తిని మోడల్‌గా తీర్చిదిద్దుతామని ములుగు కలెక్టర్ దివాకర అన్నారు. గ్రామాన్ని ఆయన పలు శాఖల అధికారులతో కలిసి గురువారం సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో గ్రామస్థులతో సమావేశమయ్యారు. ప్రజలకు కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ములుగు జిల్లా పర్యటించిన సందర్భంగా ఏజెన్సీ గ్రామాల పరిస్థితులను గురించి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను అడగ్గా కొండపర్తి స్థితిగతులను ఆయనకు ఆమె వివరించారని తెలిపారు. దీంతో కొండపర్తిని గవర్నర్ దత్తత తీసుకున్నారని, ఈ నేపథ్యంలో ఆ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని కలెక్టర్ వివరించారు. ఇందులో భాగంగా కొండపర్తిని ప్రయోగాత్మకంగా జీరో కార్బన్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పర్యావరణహితంగా పరిశ్రమలు, సేంద్రియ వ్యవసాయం, గ్రామ అభివృద్ధి, పరిశ్రమలకు కావాల్సిన సోలార్ విద్యుత్ తయారీ వంటి అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. రహదారుల మరమ్మత్తులు, డ్రెయినేజీ వ్యవస్థ, ఇంటింటికీ మరుగుదొడ్లు, నూతన అంగన్‌వాడీ కేంద్రాలు, పల్లె దవాఖాన, పాఠశాల భవనాలు, తాగు, సాగు నీటి సరఫరా తదితర పనులను చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

పాఠశాల తరగతి గదుల్లో డ్యూయల్ డెస్క్, డిజిటల్ క్లాస్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి త్వరలో ప్రతి ఒక్క కుటుంబానికీ రూ. 5 లక్షలు మంజూరవుతాయని తెలిపారు. కలెక్టర్ వెంట మేడారం దేవస్థానం మాజీ చైర్మన్ అరెం లచ్చుపటేల్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, ఎస్పీడీసీఎల్ డీఈఈ నాగేశ్వరరావు, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ, మండల పరిషత్‌తో పాటు పలు శాఖల అధికారులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా షేక్ ఫాతిమా జయంతి


షేక్ ఫాతిమా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : దేశంలోనే తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి వేడుకలను మహబూబాబాద్ పట్టణంలో గురువారం నిర్వహించారు. ఆమె చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఖలీల్‌పాషా ఆధ్వర్యంలో ఫాతిమా జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖలీల్‌పాషా మాట్లాడుత మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలేతో కలిసి మహిళా విద్యాభ్యున్నతికి కృషి చేసి మహనీయురాలు షేక్ ఫాతిమా అని కొనియాడారు. ఎమ్డీ. జాకీర్ హుస్సెన్, నజీర్‌బాబు, ఖాజా, నాసర్, జావిదద్, నదీమ్‌ఖాన్, జియా, ఆసిఫ్, సిరిపురం వీరన్న, గిరధర్‌గుప్తా పాల్గొన్నారు.

● తిరుమల నర్సరీలో ఫాతిమా జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సంఘాల నాయకులు బొడ్డుపల్లి ఉపేంద్రం, కామ సంజీవరావు, ఇనుగుర్తి సుధాకర్, బీ వెంకటరమణ, పాలబిందెల మల్లయ్య, ఎడ్ల రమేష్, ఫయాజ్, ఎం కిరణ్, పరంధామయ్య, రాజేందర్, ఖాజాపాషా పాల్గొన్నారు.

●భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) ఆధ్వర్యంలో ఫాతిమా జయంతిని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిండ్ల సాంబలక్ష్మి, ఎమ్డీ. ఫాతిమా, ముడుసు రాణి, పురం భాగ్యమ్మ పాల్గొన్నారు.

నాపాక బ్రహ్మోత్సవాలు ప్రారంభం


ఆలయం వద్ద హోమం చేస్తున్న భక్తులు

చిట్యాల, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నైన్‌పాక శివారులోని నాపాక సర్వతోభద్ర దేవాలయంలో లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు రమేషాచార్యులు, అఖిలాచార్యులు, శ్రీనివాసాచార్యులు, గణపతిపూజ, పుణ్యాహవచనం, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు దంపతులు పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ వై రాజయ్య, డైరెక్టర్లు పాల్గొన్నారు.

నేడు కల్యాణోత్సవం

నాపాక బ్రహ్మోత్సవాల్లో లక్ష్మీనారాయణస్వామి కల్యాణం శుక్రవారం జరగనుంది. ఈ వేడుకకు భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ, కరీంనగర్, పెద్దపల్లి జి ల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరు అవుతారని ఆలయ కమిటీ చైర్మన్ యాదండ్ల రా జయ్య తెలిపారు. భక్తులకు అవసరమైన సౌక ర్యాలు కల్పించామని, మహాన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. స్వామి వారి కల్యాణ మహోత్సవానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరు కానున్నట్లు తెలిపారు.

పోడు భూములకు హక్కు పత్రాలివ్వాలి

పెసా గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం

ఏటూరునాగారం రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న పోడుభూములకు హక్కు పత్రాలివ్వాలని పెసా గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని ఎలిశెట్టిపల్లిలో గురువారం జరిగిన పెసా గ్రామ సభకు ముఖ్య అతిథిగా పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతాల్లో పెసా గ్రామసభలకే పూర్తి అధికారాలు ఉంటాయన్నారు. 29 శాఖల కార్యక్రమాలు పెసా గ్రామసభ మేరకే నడుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సభలో పలు తీర్మానాలకు ప్రవేశపెట్టగా గ్రామస్థులు ఏకగ్రీవంగా ఆమోదించారు. భూటారం నుంచి ఎలిశెట్టిపల్లి గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, రెవెన్యూ, అటవీ భూములకు సీఎం గిరి వికాస పథకం వర్తింపజేయాలని, గ్రామంలోని పాఠశాల భవనాలను నిర్మించాలని, గొట్టికుంట చెరువు కాల్వ పూడికతీత చేపట్టాలని, ఎలిశెట్టిపల్లి నుంచి కొండాయి మధ్య జంపన్నవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ప్రేమలత, ఎఫ్‌బీవో అహ్మద్ పాషా, గ్రామ కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.



పెసా గ్రామసభలో మాట్లాడుతున్న కొమురం ప్రభాకర్

కాల్వలో బోల్తా పడిన కారు

ముగ్గురికి స్వల్ప గాయాలు

మరిపెడ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మరిపెడ విలేజీ సమీపంలోని 21ఆర్ ఎస్సారెస్పీ కాల్వలో ఓ కారు గురువారం ప్రమాదవశాత్తు పల్టీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న కారు తెల్లవారుజామున స్థానిక ఎస్సారెస్పీ కాల్వలో పడింది. ఆ కాల్వలో నీరు తక్కువగా ప్రవహిస్తుండడంతో ఎవ్వరికీ ఏ ప్రమాదం జరుగలేదు. ప్రమాద సమయంలో కారులో డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరు ఉండగా వారంతా స్వల్ప గాయాలతో బయటపడి స్థానికంగా చికిత్స పొంది మరో వాహనంలో తిరిగి హైదరాబాద్ వెళ్లారని స్థానికులు తెలిపారు.


కాల్వలో బోల్తా పడ్డ కారు

రేపటి నుంచి తొలి రాష్ట్ర స్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు

హాజరుకానున్న టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్

కేసముద్రం (మహబూబాబాద్ జిల్లా), జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణలో తొలిసారి రాష్ట్రస్థాయి 'మోడ్రన్ కబడ్డీ' క్రీడల పోటీల నిర్వహణకు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం స్టేషన్ జడ్పీ ఉన్నత పాఠశాల మైదానం వేదిక కానుంది. ఇదే మండలానికి చెందిన సీఎం ప్రధాన సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి ఆయన తండ్రి కృష్ణారెడ్డి, సోదరుడు వేం పురుషోత్తంరెడ్డిల జ్ఞాపకార్థం శనివారం నుంచి 13వతేదీ వరకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తెలిపారు. గురువారం పాఠశాల మైదానంలో క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ క్రీడలకు వేం నరేందర్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్, డీసీసీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. మోడ్రన్ కబడ్డీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నెల్లికుదురు పీడీ చెడుపల్లి ఐలయ్య 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కబడ్డీలో స్వల్ప మార్పులతో ఈ క్రీడను హైదరాబాద్ దోమల్‌గూడ ప్రభుత్వ ఫిజికల్ కళాశాల ప్రిన్సిపాల్ కుంభం రాంరెడ్డి రూపొందించినట్లు తెలిపారు. కుంభం రాంరెడ్డి ఈ ఫెడరేషన్‌కు రాష్ట్ర అధ్యక్షుడిగా, జిల్లా అధ్యక్షుడిగా కేసముద్రానికి చెందిన తేరాల శ్రీనివాస్, కార్యదర్శిగా కల్వల పీడీ కొప్పుల శంకర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో వేం నరేందర్‌రెడ్డి సహకారంతో తొలిసారి రాష్ట్రస్థాయిలో నిర్వహించే ఈ క్రీడకు నాలు గు మ్యాట్‌లతో మైదానాలను, డేఅండ్‌నైట్ మ్యాచ్‌లతో సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి అండర్ 17 బాలబాలికలు, పది ఉమ్మడి జిల్లాల నుంచి సీనియర్ టీంలు వెరసి వెయ్యి మంది వరకు ఈ క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. ఎస్ఐ మురళీధర్‌రాజ్, పీడీ కొమ్ము రాజేందర్ టీపీసీసీ సభ్యుడు దస్రూనాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, సొసైటీ మాజీ చైర్మన్ బండారు వెంకన్న, దయాకర్, అయూబ్‌ఖాన్, యాదగిరి, చిదిరాల వసంతరావు, రావుల మురళీ, దామెరకొండ ప్రవీణ్‌కుమార్, పోలెపాక నాగరాజు, పొలెపల్లి వెంకట్‌రెడ్డి, గండి శ్రీను, కొండ సురేష్, రాంబాబు, సారయ్య, భూలోకరెడ్డి, నవాజ్ మైదానాన్ని పరిశీలించారు

దుప్పి మాంసం స్వాధీనం

మహాముత్తారం, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని ఆంజనేయపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఫారెస్టు అధికారులు దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకొన్నారు. గ్రామంలో కొర్ర సత్యం అనే ఫారెస్టు వాచర్ ఇంట్లో దుప్పి మాంసం ఉందనే సమచారంతో ఆ శాఖ అధికారులు ఇంట్లోకి వెళ్లి తనిఖీ చేశారు. దీంతో ఐదు కిలోల దుప్పి మాంసం లభ్యమైంది. ఈ విషయంలో గురువారం విచారణ జరిపి సత్యంను అదుపులోకి తీసుకొని వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేశారు. పెగడపల్లి రేంజి పరిధిలో అంజనేయపల్లి ఉండటంతో స్థానికంగా పని చేసే ఫారెస్టు అధికారులు విషయాన్ని గోప్యంగా ఉంచే ప్రయత్నం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాటారం రేంజి ఫారెస్టు అధికారులు వచ్చి దుప్పి మాంసాన్ని స్వాధీనం చేసుకొన్నారు. ఈ విషయంలో పెగడపల్లి రేంజర్‌ను వివరణ కోరగా ఆంజనేయపల్లి గ్రామంలో కొర్ర సత్యం ఇంట్లో ఐదు కిలోల దుప్పి మాంసం స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

రేపు టీసీసీ పరీక్షలు షురూ

ములుగు కలెక్టరేట్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఈనెల 11 నుంచి 17 వరకు టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు ములుగులో నిర్వహిం చనున్నట్లు డీఈవో పాణిని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో డ్రా యింగ్, లోయర్ అండ్ హయ్యర్, టైలరింగ్, ఎంబ్రాయిడింగ్‌లో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. అభ్య ర్థులు హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9912342270 సెల్ నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

మానుకోట మునిసిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మానుకోట పట్టణంలో రైల్వే పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి కోరారు. ఇటీవల హైదరాబాద్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్‌నాయక్, మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కౌన్సిలర్లు కలిసి రైల్వే సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. హుస్సేన్‌నాయక్ రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లడంతో గురువారం కాజీపేట రైల్వే సీనియర్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సతీష్‌కుమార్ మానుకోటలో పర్యటించి రైల్వే సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాంమోహన్‌రెడ్డి మాట్లాడుతూ లక్షకు పైగా జనాభా కలిగిన మహబూబాబాద్‌లో జిల్లా కేంద్ర గ్రంథాలయం పక్కన ఉన్న రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌కు దిగువన ఉన్న డ్రైనేజీ కల్వర్టును వెడల్పు చేయాలని కోరారు. బంధం చెరువు అవుట్‌లెట్ రైల్వేట్రాక్ పక్కనే ఉన్న రహదారికి ఎలాంటి ఆటంకం కలుగకుండా ట్రాక్ వెంట వరద నీటి కాల్వను నిర్మించాలన్నారు.

పాత, కొత్త బజారుకు వెళ్లేందుకు అదనంగా పుట్ ఓవర్ బ్రిడ్జీ ఏర్పాటు చేయాలన్నారు. సిగ్నల్ కాలనీ, హైమాగార్డెన్స్ సమీపంలో అండర్‌బ్రిడ్జిలను వాహనాలు వెళ్లేలా తీర్చిదిద్ధాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ ఉపేందర్, బోనగిరి గంగాధర్, డౌలాగర్ శంకర్, మార్నేని రఘు, కే గోపి పాల్గొన్నారు.


కాజీపేట రైల్వే సీనియర్ ఏడీఈ సతీష్‌కుమార్‌కు సమస్యను వివరిస్తున్న రామ్మోహన్ రెడ్డి

వరంగల్ మార్కెట్ ధరలు

(రూ. వేలల్లో)

పంట	క్వింటా గరిష్ఠం	క్వింటా కనిష్ఠం
మక్కలు (బిల్టీరకం)	2502	2045
పల్లికాయ (సూక)	6300	5600
పల్లికాయ (పచ్చిది)	5000	4500
కందులు	7020	5560
పెసళ్లు	7033	4000
పత్తి	7200	5800
పసుపు (కాడి)	....	....
పసుపు (గోల)	....	....
తేజ మిర్చి	15300	9000
తేజ ఏసీ	14500	13000
వండర్‌హాట్ ఏసీ	13000	12000
యూఎస్341 ఏసీ	12500	11000
దేశీ ఏసీ	....	....
యూఎస్341	....	....
సింగిల్‌పట్టి ఏసీ	....	....
తాలు మిర్చి	6500	3000

- వరంగల్ వ్యవసాయం

మోగిన ఐలోని మల్లన్న డోలు

- 12వ తేదీ నుంచి జాతర
- ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం ముస్తాబు

- జానపదుల సవ్వడులు ఇక్కడి ప్రత్యేకత
- వివిధ పూజా విధానాలు ఆచరించనున్న భక్తులు

ఆధ్యాత్మికం


ఆలయంలో భక్తులు కట్టిన టెంకాయ బంధనం మొక్కులు (ఫైల్)

కోడె కట్టుట.. టెంకాయ బంధనం

శివుడి వాహనం కోడె (నంది) కోరికలు తీరితే కోడెను కడుతారు. ఖండోభ అవతారంలో స్వామి వారికి భార్యలు కుడిపక్క గొల్ల కేతమ్మ ఎడమ పక్కన బలిజ మేడమ్మలు కొలువయ్యారు. పెళ్లి కాని వారు, సంతానం లేమి, తదితర సమస్యలు ఉత్పన్నమైనప్పుడు మొక్కుబడి టెంకాయ బంధనం చేస్తారు. కొబ్బరికాయ, పసుపు, కుంకుమ, జాకెట్ ముక్క ముడుపు కడుతారు. కోరికలు తీరాక ముడుపు విప్పి మొక్కుబడిని చెల్లిస్తారు. ఇది తరతరాలుగా వస్తున్న భక్తుల నమ్మకం. ఒడి బియ్యం పసుపు, నూనెతో కలిపి పోకచెక్కలు, ఖర్జూర పండ్లు, ఇద్దరు అమ్మవార్లకు చీరలు, జాకెట్ ముక్కలు, గాజులు పెడతారు. స్వామి వారికి దోతి తువ్వాల సమర్పిస్తూ ఒడి బియ్యం పోసి మొక్కు తీర్చుకుంటారు. రాణి రుద్రమదేవి సైతం తన కూతురు ముమ్మడమ్మకు సంతానప్రాప్తి కోసం ఐదు రోజులు ఇక్కడే ఉండి మొక్కుకున్నట్లు చరిత్ర ఆధారాలు స్పష్టం చేస్తున్నాయి.

ఐనవోలు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): పూర్వకాలంలో జానపదుల జాతరగా కీర్తి గడించి.. శైవారాధన పూజలు అందుకుంటున్న ఐనవోలు మల్లికార్జునస్వామి (మల్లన్న) జాతర భక్తులకు ఎంతో ప్రాశస్త్యమైనది. 1100 ఏళ్ల శైవక్షేత్రమైన అష్టోత్తర స్తంభాల ఆలయంలో కోరికలు తీర్చేందుకు కోరమీసాల మల్లన్న కొలువయ్యాడని భక్తుల విశ్వాసం. విభిన్న శైవాగామ పద్ధతుల్లో నిత్యపూజలు అందుకునే మల్లన్నస్వామి ఒక చేతిలో ఖడ్గం, మరో చేతిలో త్రిశూలం, ఢమురకం.. తలపై కిరీటం, మూతిపై మీసంతో ప్రత్యేకంగా దర్శనమిస్తాడు. ప్రతీ రోజు శైవాగమ పద్ధతిననుసరించి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం జరుగుతుండగా ముఖ్య పూజల్లో భక్తులు బోనాలు, పట్నాలతో నైవేద్యం సమర్పిస్తారు.

స్వామి అమ్మవార్లకు బోనం, నైవేద్యం

భక్తులు బోనం అన్నంలో పాలు, బెల్లంతో పరామాన్నం వండుతారు. కాకరకాయ, చిక్కుడుకాయ, వంకాయ, గుమ్మడికాయ అన్ని కలిపి వండి పచ్చి పులుసుతో నైవేద్యం సమర్పిస్తారు. ఆలయంలో స్వామి వారికి అర్చకులు ఉదయం బాల బోగం, మధ్యాహ్నం మహానైవేద్యం, సాయంత్రం ప్రదోశకాల బోగం సమర్పిస్తారు. ఒగ్గు పూజారులు రాత్రి స్వామి వారికి పవళింపు సేవతో ద్వారబంధనం చేస్తారు.

బండారి పసుపు.. గజ్జెల లాగు..

తెలుపు బొట్టు విభూతి పెట్టుకున్న వారితో మరణం ఉండకూడదని మణిమల్లాసురులనే రాక్షసులు బ్రహ్మచే వరం పొందారు. అదే రాక్షసులను సంహరించేందుకు పసుపు(బండారి) బొట్టు గజ్జెల లాగు తొడిగి జాలి ముస్కు వేసుకోని కొరడా, త్రిశూలం, ఢమురుకంతో వచ్చి మల్లికార్జున స్వామి రాక్షసులను సంహరించడాని భక్తుల విశ్వాసం. భక్తులు పసుపును కిలోల కొద్దీ తీసుకవచ్చి స్వామి వారికి సమర్పించి వెంట కొంత తీసుకెళ్తారు. ఒగ్గు పూజారుల కథల్లో మల్లన్న కు-మంగోలియ దేశానికి పసుపు సంబంధం కనిపిస్తుంది.


భక్తి పారవశ్యంతో శివసత్తులు (ఫైల్)

శివసత్తులు.. శివసతులు

జాతరలో ఎటు చూసినా శివసత్తుల పూనకాలే కనిపిస్తాయి. శివసతులే శివసత్తులుగా పిలువబడుతున్నారు. శివుడికి నాట్యం అంటే ఇష్టం మహిళలు శివుడిని కల్యాణం చేసుకునే సంప్రదాయం పూర్వ కాలం నుంచి వస్తుంది. అందులో భాగంగానే పునకాల నడుమ నృత్యాలు చేస్తారు. పురుషులు మహిళా వేషాధారణలో తన్మయం చెందుతారు.

గండ దీపం.. శేవాలు

గండాలు తీరితే గండదీపం పెడుతారు. తలపై దీపం పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తారు. పిల్లజెల్ల సల్లగా ఉంటే శేవాలు తీస్తామని మొక్కుకున్న వారు తలనీలాలు సమర్పిస్తారు.

పుట్టమట్టితో ఇంట్లో గద్దెల నిర్మాణం

మల్లికార్జునస్వామిని ఇలవేల్పు దైవంగా భావించే యాదవులు, కుర్మలు, ఇలవేల్పులుగా కొలిచే మరిన్ని కులాలవారు జాతరకు ముందు పుట్ట మన్నుతో ఇంట్లో మల్లన్న గద్దెలు నిర్మించుకోని రోజు సాయంత్రం ఇళ్లలో డోలు మోగిస్తారు. ఆలయంలో మల్లన్న స్వామి పుట్టమన్ను రూపంలోనే కొలువయ్యాడు. నెల పట్టులు సస్టేడు (ఏడు) వారాలు పండుగను జరుపుకుంటారు. ఇళ్లలో డోలు మోగించి నెల పాటు భక్తిపారవశ్యంతో మాంసహారం, మద్యానికి దూరంగా ఉంటూ జాతరకు వచ్చి దర్శనం చేసుకుంటారు. పాలు, పెరుగు బయటికి ఇవ్వకుండా నేతి(నెయి)ని చేసి స్వామి వారికి దీపంగా సమర్పిస్తారు.

నృత్య మండపంలో సల్లవడ్డనం

బండారి పూసుకున్న భక్తులు కాకతీయుల నృత్యమండపంలో కొరడాల మధ్య శివనాట్యం చేసి మల్లన్నను స్మరిస్తూ సల్ల కవ్వం (మజ్జిగ) చేసి స్వీకరిస్తారు. దీనిని చూడటానికి భక్తులు వేలసంఖ్యలో హాజరవుతారు. శివసత్తుల నృత్యాలు మండపాన్ని మారుమోగిస్తుండగా పసుపుమయమవుతుంది.

జాతర

ఐనవోలు మల్లన్నకు డిసెంబరు 16న సోమవారం దృష్టి కుంభం జరిగింది. ఈ నెల 12న ధ్వజారోహణంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 13న బోగి పండుగ 14న మకర సంక్రాంతి ఈ రెండు రోజుల్లో లక్షలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటారు. తదుపరి ఉగాది వరకు ప్రతీ ఆది, బుధవారం వారాంతపు జాతర కొనసాగుతుంది. మొత్తం 11 వారాల జాతరకు లక్షల భక్తులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చి దైవ దర్శనం చేసుకొని మొక్కులు ముట్టచెప్పుతారు.


ఒగ్గు పూజారుల పట్నం తంతు (ఫైల్)

చెలుక, నజరు, పెద్దపట్నాల తంతు

మొక్కులతో ఆలయానికి వచ్చే భక్తులు ముందుగా ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించుకోని మొక్కులు చెల్లించాకే స్వామి వారిని దర్శించుకుంటారు. బండారి పలుకపై తెల్లపిండి పసుపు కనుగోల్లు, దోశెడు బియ్యం పోసి మైలపోలు తీస్తారు. కుడుక, పోక, ఖర్జూర, పసుపు గౌరమ్మను పెట్టి రైక మలపు తెల్లతువ్వాల పెట్టి మైలపోలు తీశాక, తంగడిపచ్చతో చల్లి తెల్లపిండిలో పలుక కొట్టి పట్నం(పటం) వేసి మల్లన్న కథలు చెప్పుతారు. శరణు మల్లేశా.. అంటూ పాటలోనే కల్యాణం చేసి పట్నం మీద అక్షింతలు వేస్తారు. భక్తులు ఒక్కకొద్దు విడిచి స్వామి వారిని దర్శించుకుంటారు. పెద్దపట్నం వేసి స్వామి కథ ను చెప్పుతారు. జానపదుల అవాహనాల్లో పట్నం అంటే 'ఆసనం' రూపకంలో శివుడిని ఆహ్వానించడం అన్నమాట. స్వామి వారికి ఉదయం మేలుకొలుపు, రాత్రి పవళింపు ఒగ్గు పూజారులే చేయం ఆనవాయితీగా వస్తోంది.

సంక్రాంతికే ప్రభల జాతర

సంక్రాంతి వరకు మొదటి పంట పండి రెండో పంట రైతు ఇంటికి చేరుకుంటాయి. ధాన్యం దిగుబడులు పెరుగాలని పశుసంపద వృద్ధి చెందాలని ప్రభల బండ్లను (ఎద్దుల బండ్లు) సుందరంగా అలంకరించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. మార్నేని వంశీయులు పెద్ద రథంను (శిడి) అందంగా ముస్తాబు చేసి గ్రామంలోని పురవీధుల గుండా మహానివేదనను ఆలయానికి తీసుకువస్తారు. దీనిని అనుసరించి వివిధ గ్రామాల నుంచి వచ్చే బంతి పూల బండ్లు ఆలయం చుట్టూ తిరుగుతాయి. సాయంత్రం నుంచి తెల్లవారేవరకు శోభ సంతరించుకుంటుంది. దీనిని బట్టే జానపదుల జాతరగా పిలుబడుతుందని ప్రచారంలో ఉంది. ఒగ్గు పూజారులు పట్నాలు వేసి ఢమురుకాల శబ్దాల నడుమ భక్తులకు దీవనార్థి ఇస్తారు.

ఐనవోలు జాతర ఉత్సవ కమిటీ నియామకం

ఐనవోలు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఐనవోలు మల్లికార్జునస్వామి దేవస్థానం జాతర ఉత్సవ కమిటీని ప్రకటించారు. ఈ కమిటీ పదవీకాలం కేవలం 4 రోజులకే ఇచ్చారు. ఈ మేరకు దేవాదాయ, ధర్మదాయశాఖ కమిషనర్ ఇ.శ్రీధర్ నియామకపు ఉత్తర్వులు వెలువరించారు. ఈ కమిటీలో మొత్తం 14 మంది సభ్యుల(ధర్మకర్తల)ను నియమించారు. ఈ కమిటీ పదవీకాలం ఈ నెల 12 నుంచి 15 వరకు కొనసాగనుంది. కమిటీలో 14 మంది సభ్యులను నియమించారు. కమ్మగొని ప్రభాకర్‌గౌడ్(కొత్తపల్లి), మానాల సుదర్శన్‌రెడ్డి(కొండపర్తి), బండెల వెంకన్న (దౌలత్‌నగర్), ధరం పూర్ణచందర్(పర్వతగిరి), బండ సరిత(ల్యాబర్తి), గుంటి కుమారస్వామి(ఇల్లంద), కొండేటి మమత(వర్ధన్నపేట), నూనావత్ కీమానాయక్ (బీకే తండా), కూస చిరంజీవి(పెరుమాండ్లగూడెం), పెండ్లి సంపత్(ఒంటిమామిడిపల్లి), దొమకొండ హరీష్(నందనం), నూతనగంటి రాజు(దమ్మన్నపేట), పల్లకొండ రమేష్(ఐనవోలు), సి.మధుసూదన్(కొండాపూర్, రంగారెడ్డి జిల్లా దాత) ఉత్సవ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సంప్రదాయ క్రీడలను భావితరాలకు అందించాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- గీసుగొండలో రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలు ప్రారంభం

ఖోఖో క్రీడల ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి →



గీసుగొండ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): దేహదారుఢ్యంతో పాటు, మానసికోల్లాసాన్ని కలిగించే సంప్రదాయ క్రీడలను భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కోరారు. గీసుగొండ జడ్పీ పాఠశాలలో 57వ రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలను ఆయన గురువారం ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. క్రీడలపై ఆసక్తి ఉన్న వారికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోందని స్పష్టం చేశారు. మనకంటే తక్కువ జనాభా ఉన్న దేశాలు ఆటల్లో ఎంతగానో రాణిస్తున్నాయన్నారు. రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను పరకాల నియోజకవర్గంలో నిర్వహించాలని, దానికి తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ఖోఖో పోటీల నిర్వహణకు ఆర్థిక సహకారంతో పాటు క్రీడాకారులకు భోజనవసతిని కల్పించిన వారిని ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు.

మొగిలిచర్లలో స్పోర్ట్స్ సిటీకి కృషి

మొగిలిచర్లలో స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి హామీ ఇచ్చారు. ఖోఖో పోటీల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. గీసుగొండలో ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖోఖో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ ఆయిల్‌సీడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. అజీజ్‌ఖాన్, వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా విద్యాశాఖాధికారి జ్ఞానేశ్వర్, ఖోఖో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ కన్వీనర్ వీరగోని రాజ్‌కుమార్, అల్లం స్వప్నదేవి బాలకిశోర్‌రెడ్డి, వరంగల్ ఒలంపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కైలాస్‌యాదవ్, రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ, హెచ్‌ఎం పట్టాభి, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, అధికార ప్రతినిధి చాడా కొమురారెడ్డి, నాయకులు అల్లం మర్రెడ్డి, నాగరాజు, బాబు, పీడీలు కోట రాంబాబు, స్వప్న, భిక్షపతి, రాజన్న, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా పోటీలు

వరంగల్ జిల్లా గీసుగొండ జడ్పీ పాఠశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో వివిధ జిల్లాల జట్లు హోరాహోరీగా పోటీపడుతున్నాయి. గురువారం మొదటి రోజు మహిళల విభాగంలో హైదరాబాద్ జట్టు ఖమ్మం జట్టును 40-17 పాయింట్లతో చిత్తుచేసింది. మహబూబాబాద్ జట్టు నిజామాబాద్ జట్టును 26-11 పాయింట్లతో ఓడించింది. ఆదిలాబాద్ జట్టు మెదక్ జట్టును 56-2 పాయింట్లతో చిత్తుచేయగా వరంగల్ కరీంనగర్‌పై 26-14 పాయింట్లతో రంగారెడ్డి జట్టు నిజామాబాద్‌పై 50-12తో పాయింట్ల తేడాతో విజయం సాధించింది. పురుషుల విభాగంలో వరంగల్ జట్టు నల్లగొండపై (36-22), హైదరాబాద్ జట్టు నిజామాబాద్ జట్టుపై(34-14), ఆదిలాబాద్ జట్టు మెదక్‌పై (35-30), రంగారెడ్డి జట్టు నిజామాబాద్‌పై (50-12), కరీంనగర్ జట్టు నల్లగొండ జట్టుపై (28-22), ఖమ్మం జట్టు మహబూబ్‌నగర్ జట్టుపై (38-26) పాయింట్ల తేడాతో విజయం సాధించాయి.

సన్నాలకు బోనస్ ఏదీ?

(3వ పేజీ తరువాయి)

ఉండటం మూలన రైతులకు అందాల్సిన బోనస్ డబ్బులు విడుదల కావటం లేదని సమాచారం.

రూ.85.24కోట్ల బోనస్ పెండింగ్

సన్నధాన్యానికి బోనస్‌కు బ్రేక్ పడటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ప్రకటనతో చాలా మంది రైతులు బోనస్‌పై ఆశతో బయట మార్కెట్లో విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లోనే అమ్మకాలు చేశారు. క్వింటాలుకు 5కిలోల వరకు తరుగు తీసినా బోనస్‌పై ఆశతో అమ్మకాలు చేశారు. అయితే గత నెల రోజులుగా కొనుగోలు కేంద్రాల్లో అమ్మితే మద్దతు ధర రూ.2,320మాత్రమే రైతుల ఖాతాల్లో జమయినట్టుగా మెసేజ్ రావటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ దాదాపుగా పూర్తయినా రైతులకు అందాల్సిన బోనస్ జమ కాకపోవటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 85,907 మంది రైతులు సన్నధాన్యం విక్రయించేందుకు అర్హత పొందారు. వీరిలో ఇప్పటి వరకు 51,342మంది రైతులు తమ ధాన్యాన్ని విక్రయించి రూ.106.58కోట్ల బోనస్‌ను పొందారు. ఇంకా 33,958మంది రైతులకు 85.24 కోట్ల బోనస్ డబ్బులు అందాల్సి ఉంది.

అయితే వీరిలో అత్యధికంగా హనుమకొండ జిల్లాలో 13,361 మంది రైతులకు 28.69 కోట్ల బోనస్ వచ్చింది. ఇంకా కేవలం 657మంది రైతులకు రూ.1.47కోట్ల బోనస్ పెం డింగ్‌లో ఉంది. అలాగే వరంగల్ జిల్లాలో 11 వేల మంది రైతులకు రూ. 25.15కోట్ల బోనస్ జమ అయింది. ఇంకా 14,019 మందికి రూ.32 కోట్ల బోనస్ అందాల్సి ఉంది. అతి తక్కువగా భూపాలపల్లి జిల్లాలో 7,700 రైతులకు రూ.4.36 కోట్ల బోనస్ మాత్రమే జమ అయింది. ఇంకా 4,150 మంది రైతులకు రూ.8.40 కోట్ల వరకు బోనస్ డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా రూ.85.24కోట్ల బోనస్ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ కాకపోవటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

'సెపక్‌తక్రా' పోటీలకు సర్వం సిద్ధం

- నేటి నుంచి జేఎన్‌ఎస్‌లో జాతీయ స్థాయి క్రీడలు
- 28 రాష్ట్రాల నుంచి 600 మంది క్రీడాకారులు హాజరు
- బస, భోజన ఏర్పాట్లను పూర్తి చేసిన నిర్వాహకులు


జేఎన్‌ఎస్‌కు వస్తున్న క్రీడాకారులు

వరంగల్ స్పోర్ట్స్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సెపక్‌తక్రా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ఈ నెల 14 వరకు హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ (జేఎన్) ఇండోర్, ఔట్ డోర్ స్టేడియంలో 34వ జాతీయ స్థాయి సీనియర్ స్త్రీ, పురుషుల సెపక్‌తక్రా చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం కానున్నాయి. పురుషుల విభాగంలో 28రాష్ట్రాలు, స్త్రీల విభాగంలో 22 రాష్ట్రాల నుంచి 600మంది క్రీడాకారులు 150మంది టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లు, రెఫరీలు పాల్గొననున్నారు. అదే విధంగా సీనియర్స్ స్త్రీ, పురుషుల విభాగాల్లో 5రోజుల పాటు పండుగ వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేశారు. ఫుట్ వాలీబాల్‌గా కీర్తి గడించి.. నేడు సెపక్‌తక్రాగా రూపాంతరం చెందిన క్రీడా పోటీలు 20 ఏళ్ల కిందట హనుమకొండ నగరంలో నిర్వహించారు. ఇప్పుడు జేఎన్‌ఎస్ స్టేడియం వేదికగా జాతీయ స్థాయిలో పోటీలు నిర్వహించనున్నారు. పోటీల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి హాజరయ్యే క్రీడాకారులకు, టెక్నికల్ అఫీషియల్స్, కోచ్‌లకు నగరంలోని వివిధ ప్రైవేటు హోటల్స్, పాఠశాలలు, యూత్ హాస్టల్‌లో బస సౌకర్యాలను నిర్వాహకుల ఏర్పాట్లు చేశారు. క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు టెక్నికల్ అఫీషియల్స్‌కు జేఎన్‌ఎస్‌లో భోజన వసతి ఏర్పాటు చేసినట్లు సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెక్కల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

నాలుగు పద్ధతుల్లో క్రీడల నిర్వహణ

టీమ్ ఈవెంట్, రెగో, డబుల్స్, కాడ్ లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిన క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. టీ ఈవెంట్, రెగో విభాగాల్లో ముగ్గురు, ముగ్గురు క్రీడాకారులు పోటీలో పాల్గొంటారు. అదే విధంగా డబుల్స్‌లో ఇద్దరు ఇద్దరు చొప్పున పోటీ పడగా కాడ్ విభాగంలో నలుగురి చొప్పున పోటీల్లో ఎదురెదురుగా పోటీల్లో పాల్గొంటారు.

క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి




రెక్కల శ్రీనివాస్‌రెడ్డి, సెపక్‌తక్రా అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

జేఎన్ ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియంలో 5రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి సెపక్‌తక్రా క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు అన్ని విధాలుగా ఏర్పాట్లను పూర్తి చేశాం. క్రీడాకారులకు నగరంలోని ప్రైవేటు స్కూల్‌లు, యూత్ హాస్టల్‌లో బస వసతి కల్పించాం. అదే విధంగా టెక్నికల్ అఫీషియల్స్, రెఫరీలకు సమీపంలోని ప్రైవేట్ హోటల్స్‌లో బస సౌకర్యంతో పాటు జేఎన్‌ఎస్‌లో భోజన వసతి ఏర్పాటు చేశాం.

పలిమెలపై పట్టింపేదీ?

- నేటికీ చెక్కుచెదరని ఇచ్చంపల్లి
- ఫ్రెంచ్ కాలం నాటి ప్రాజెక్టు ఆనవాళ్లు
- సర్వాయిపేట-దమ్మూర్ ప్రాంతంలో సంగమం
- కొండల మధ్యన పారే గోదావరి పరవళ్లు
- మైమరపించే పలిమెల ప్రకృతి అందాలు
- దృష్టిసారిస్తే పర్యాటకంగా ఎంతో అభివృద్ధి

సంగమ తీరం వద్ద గోదావరి పరవళ్లు


మహదేవపూర్ రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : చుట్టూ ఎత్తైన కొండలు.. వాటి మధ్య ప్రవహించే గోదావరి పరవళ్లు ఓ వైపు. శతాబ్దాల కాలం నాటి ప్రాజెక్టు.. ఇప్పటికి చెక్కు చెదరని ఆనవాళ్లు మరో వైపు. ఇలా అడుగడుగునా ఏదో ఒక కొత్త అనుభూతిని పంచే ప్రకృతి అందాలు పంచుకుతున్న మారుమూల ప్రాంతం పలిమెల మండలం. చారిత్రాత్మక సిగలో ఇమిడిన పర్యాటక ప్రాంతాలెన్నిటికో నిలయం. వీటిపై పర్యాటకశాఖ, ఇటు స్థానిక అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తుండటంతో ప్రకృతి అందాలు ప్రపంచానికి తెలియకుండానే పోతున్నాయి.

శతాబ్దాల కాలం నాటి ఇచ్చంపల్లి ప్రాజెక్టు

శతాబ్దాల కాలం కింద పలిమెల మండలం వెంచంపల్లి వద్ద అప్పటి ఫ్రెంచ్ ప్రభుత్వం నిర్మించిన ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఆకృతులు ఈమండలానికి తరగని వన్నెలా నిలిచాయి. ఈప్రాజెక్టుకు ఓవైపు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, మరో వైపు తెలంగాణ రాష్ట్రాలు ఉంటాయి. ఫ్రెంచ్ ప్రభుత్వం సుమారు 2వేల మంది కూలీలతో ప్రాజెక్టు నిర్మాణం చేపట్టగా ప్రారంభంలోనే ప్లేగు వ్యాధి సోకి వారంతా మృతి చెందారు. దీంతో నాడు ప్రాజెక్టు నిర్మాణం మధ్యలోనే ఆగిపోగా.. ఆ అసంపూర్తి నిర్మాణాలు ఇప్పటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయి. ప్రాజెక్టు నిర్మాణం కోసం వెంచంపల్లి వద్ద గోదావరి నదిలో నిర్మించిన తాత్కాలిక రోడ్డు, ఛత్తీస్‌గఢ్ వైపు గోదావరి నది మధ్యలో నిర్మించిన ప్రాజెక్ట్ దిమ్మెలు కనువిందు చేస్తున్నాయి. శతాబ్దాల కాలంనాటి ప్రాజెక్టు కావడంతో పర్యాటకులు సెలవు దినాల్లో వచ్చి సేదదీరుతుంటారు. ఈనిర్మాణాలు డంగు సున్నంతో నిర్మించడంతో ఇప్పటికీ చెక్కు చెదరలేదని స్థానికులు, చరిత్రకారులు చెబుతున్నారు.

సంగమ తీరం.. పర్యాటక హారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మారుమూల పలిమెల మండలంలోని సర్వాయిపేట, దమ్మూర్ శివార్లలో గోదావరి-ఇంద్రావతి నదుల సంగమ(రెండు నదులు కలిసే చోటు) తీరం పర్యాటకులను మైమరపింపజేస్తోంది. తెలంగాణ, మహారాష్ట్రలను వేరు చేస్తూ గోదావరి నది, మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలను వేరు చేస్తూ ఇంద్రావతి నది ఇక్కడ కలుస్తాయి. ఈప్రాంతం వద్ద మహారాష్ట్ర, తెలంగాణలతో పాటు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల వైపు ఎత్తైన కొండలు.. ఆకొండలను చీల్చుతూ రెండు నదులు కలిసే సంగమ తీరం ఎంతో ఆహ్లాదంగా కనిపిస్తుంది. ఇక్కడ గోదావరి, ఇంద్రావతి నదుల్లో నల్లరాతి బండలు..వాటిపై వెళ్తున్న గోదావరి అలలు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. సినిమాటిక్ తరహాలో ఈప్రాంతంలో లొకేషన్లు ప్రతిభింబిస్తాయి. కనులవిందుగా కనిపించే ఈదృశ్యాలను తిలకించేందుకు పలిమెల మండలంలోని సర్వాయిపేట, దమ్మూర్ గ్రామశివార్లలోని అటవీ ప్రాంతం ద్వారా నేరుగా లేక మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సిరొంచా తాలూకా అసరెల్లి మీదుగా ఈ ప్రాంతానికి వెళ్లొచ్చు.

అద్భుతంగా ఉన్నా.. ఆదరణ లేక..

ఎత్తైన కొండల మధ్యన ఉన్న గోదావరి-ఇంద్రావతి నదుల సంగమ తీరం, ఏళ్ల కాలం నాటి ఇచ్చంపల్లి ప్రాజెక్టు పలిమెల పర్యాటకానికి వన్నె తీసుకువస్తున్న అధికారులు దృష్టిసారించకపోవడంతో ఆ అందాలు కనుమరుగవుతున్నాయి. పర్యాటకంగా ఈరెండింటిపై అధికారులు దృష్టిసారిస్తే ఎంతో అభివృద్ధి చెందే అవకాశం ఉంది. పర్యాటకులు వెళ్లేందుకు కనీసం వసతులు కల్పించినా సందర్శకులు మాత్రం వారాంతంలో భారీగా తరలివస్తున్నారు. ఆహ్లాదం పంచే అడవి అందాలు.. గత కాలం ప్రాజెక్టు, నదుల కలయికలను చూసేందుకు వచ్చే పర్యాటకులను మరింత ఆకర్షించేలా అభివృద్ధి చేస్తే పలిమెల మండలవ్యాప్తంగా ఉన్న గిరిజనులకు ఉపాధి కూడా దొరికే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తి పారవశ్యం మిళితం

లెంకలగడ్డ నుంచి మొదలు.. ముకునూర్, నీలంపల్లి వరకు ఉన్న అటవీ ప్రాంతం ఎంతో ఆహ్లాదాన్ని పంచుతుంది. గుట్టల మధ్య నుంచి వెళ్తుంటే ఎంతటి ఏసీలు కూడా పనిచేయనంతా శీతల ఉపశమనాన్ని పొందొచ్చు. నీలంపల్లి సమీపంలోని కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గోదావరి, ఇంద్రావతి నదుల కలయిక వద్ద నది మధ్యలో శివలింగం ఇటుగా వచ్చిన వారికి భక్తి పారవశ్యాన్ని నింపుతాయి. ఈరెండు నదుల కలయిక వద్ద మధ్య ఉన్న శివలింగం గోదావరి నది ప్రవాహం తగ్గితేనే బయటకు కనిపిస్తుంది. ప్రవాహం ఉన్నన్ని రోజులు ఆశివలింగం గోదావరి నది క్రిందే నిక్షిప్తమై ఉంటుంది. రెండు నదులు కలుస్తుండటం, నది మధ్యలో శివలింగం ఉండటంతో మహారాష్ట్ర వైపు ఉన్న కొండమీద ప్రతి మహాశివరాత్రికి శివకళ్యాణం జరుపుతారని అక్కడి వారు చెబుతున్నారు.

దమ్మూరు సమీపంలో గోదావరి నది అందాలు



ఇచ్చంపల్లి వద్ద గోదావరిపై ప్రాజెక్టు కట్టడాలు

25న సీపీఐ శత వార్షికోత్సవ సభ

• పార్టీ జిల్లా కార్యదర్శి విజయసారథి


ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న విజయసారథి

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆవిర్భవించి వంద సంవత్సరాలైన సందర్భంగా మానుకోట జిల్లా కేంద్రంలో ఈనెల 25న వేలాది మందితో సీపీఐ శత వార్షికోత్సవ సభను నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి తెలిపారు. మహబూబాబాద్ వీరభవన్‌లో గురువారం నిర్వహించిన సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం దేశ ప్రజల కోసం కొట్లాడిన ఏకైక పార్టీ సీపీఐ అని చెప్పారు. పేద ప్రజల కోసం, దోపిడీ లేని సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా నీడలో పోరాటాలు చేసినట్లు పేర్కొన్నారు. ప్రపంచ ఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్మృతి చిహ్నం ఏర్పాటుతో పాటు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మానుకోట నియోజకవర్గ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు వివరించారు శత వార్షికోత్సవ సభకు ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మునిసిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారథిరెడ్డి, పెరుగుకుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, వరిపెల్లి వెంకన్న, వీరవెల్లి రవి, వెలుగు శ్రావణ్, మేక వీరన్న, అశోక్, రవీందర్, వికాస్, అనిల్ పాల్గొన్నారు.

ఐదు తండాలను కలిపి జీపీగా గుర్తించాలి

• ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): మానుకోట మునిసిపల్ శనిగపురం శివారులోని ఐదు తండాలు భగ్గుతండా, రాంసింగ్‌తండా, బోరింగ్‌తండా, అమిర్యాతండా, కుమ్మరికుంట్ల తండాలను కలిపి గ్రామ పంచాయతీగా గుర్తించాలని స్థానిక ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ విజ్ఞప్తి చేశారు. సదరు విషయాన్ని ఆయా తండాలవాసులు ఎమ్మెల్యే మురళీనాయక్ దృష్టికి తీసుకురావడంతో వారితో కలిసి హైదరాబాద్‌లో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం. నరేందర్‌రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ ఐదు తండాలను కలిపి జీపీగా ఏర్పాటు చేసి ఆయా తండాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. అదే విధంగా శనిగపురంలో సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బానోత్ హరిసింగ్, కాంగ్రెస్ నాయకులు ఎల్లండి వెంకట్‌రెడ్డి, భద్రునాయక్, భాస్కర్, శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న ప్రజాపంథా నేతలు

పంటలకు గిట్టుబాటు ధర చట్టం తేవాలి

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చట్టం చేయాలని అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయూకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న డిమాండ్ చేశారు. మహబూబాబాద్ కూరగాయల మార్కెట్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రి మీదుగా నెహ్రూసెంటర్, ఇందిరాగాంధీ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐయూకేఎస్ ఆలిండియా కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో రైతాంగ డిమాండ్స్ డేను నిర్వహించినట్లు చెప్పారు. ఉపాధిహామీ పథకం కూలీలకు వందరోజులు కాకుండా 200 రోజుల పనిదినాలు కల్పించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం, పూనెం ప్రభాకర్, పైండ్ల యాకయ్య, ఉమగాని సత్యం, రాములు, జక్కుల యాకయ్య, బిక్షం, రంగయ్య, పాపయ్య, రాంప్రసాద్, నవీన్, అశోక్, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'బెనిఫిట్స్‌ను అందించాలి'

డోర్నకల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను వెంటనే అందించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్ అజీజ్, శివప్రసాద్ అన్నారు. గురువారం డోర్నకల్ ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహబూబ్‌నగర్ జిల్లాలో పదవీవిరమణ పొంది ఎనిమిది నెలలు దాటిన ఏఎస్సై షాదీక్‌కు రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్‌లు అందకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటానంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రకటించడం బాధకరమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పదవీవిరమణ పొందిన ఉద్యోగుల బకాయిలను అందించాలన్నారు. ఇటీవల జరిగిన కుల గణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్లందరికి వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలన్నారు. సోమనబోయిన శ్రీనివాస్, సాహెబ్‌ఆలీ, శంకర్, అమీనా, కృపాకాంత, నమితి, అనిత, వసంత, రాణి, దమయంతి, శేషుకుమారి, శ్యామల, మాలతి, కమల పాల్గొన్నారు.


ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ గణేష్‌కు బియ్యం అందజేస్తున్న ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు

మధ్యాహ్న భోజనానికి 2.25 క్వింటాళ్ల బియ్యం అందజేత

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించటం ద్వారా విద్యాప్రమాణాలు పెరుగుతాయని ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లయ్య, గౌరవ అధ్యక్షుడు బోనగిరి రవీంద్రగుప్తా అన్నారు. మహబూబాబాద్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ గణేష్‌కు ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం 2 క్వింటాళ్ల 25 కేజీల బియ్యాన్ని అందచేసి, మాట్లాడారు. అసోసియేషన్ బాధ్యులు బొడ్డుపెల్లి ఉపేంద్రం, జంగాల విజయ్‌కుమార్, బొల్లం శ్రీనివాస్, సుంకర వెంకటేశ్వర్లు, కొడారి శ్రీనివాస్, తీగల రాజేందర్, బలాష్టి రమేష్, బొడ్ల శ్రీనివాస్‌రావుల ఆర్థిక సహకారంతో బియ్యం అందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు ఆకుల శంభయ్య, కన్న అశోక్, నహీంపాష, మధ్యాహ్న బోజన నిర్వాహకులు రమేష్ పాల్గొన్నారు.

చైనా మాంజాను విక్రయిస్తే జైలుకే : సీఐ

గూడూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : చైనా మాంజాను అమ్మినా.. నిల్వ చేసినా.. రవాణా చేసినా.. వారికి ఐదేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు సీఐ బాబురావు హెచ్చరించారు. గూడూరులో దుకాణసముదాయాల్లో పోలీసులు గురువారం రాత్రి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనుషులు, పక్షులకు, జీవరాశుల ప్రాణాలకు ఆపాయంగా మారిన చైనా మంజాను విక్రయించవద్దన్నారు. ఎవరైన విక్రయించినా.. వినియోగించినా.. వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చైనా మంజాలో ప్రమాకర గాజుపొడి, అల్యూమినియం ఆక్సైడ్ కలుపుతారని చెప్పారు. గట్టితనం కోసం సింథటిక్, ఫైబర్ మిళితం చేస్తారన్నారు. కొత్తగూడ ఎస్సై కుషకుమార్, గంగారం ఎస్సై రవికుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


దుకాణంలో తనిఖీ చేస్తున్న సీఐ బాబురావు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

• మరిపెడ అదనపు ఎస్సై సంతోష్

మరిపెడ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : సైబర్ నేరాల విషయంలో ప్రతీ ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని మరిపెడ ఎస్సై సంతోశ్ అన్నారు. మరిపెడ హైస్కూల్ విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ ఫొటోలను సోషల్ మీడియాలో వైరల్ చేయొద్దని సూచించారు. డయల్ 100, 1930కు ఫోన్‌చేస్తే సైబర్ నేరాలు చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేస్తామన్నారు. బ్యాంక్ అకౌంట్ నంబర్లు, ఓటీపీలు ఇతరులకు తెలుపొద్దన్నారు. ప్రధానోపాధ్యాయుడు అనంతరావు, స్టాఫ్ సెక్రటరీ రాంమోహన్, ఏఎస్ఐ హన్మంత్, హెచ్‌సీ హీర్యా, పీసీ శ్రీనివాస్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'పదవీ విరమణ వయస్సు పెంపుదల నిర్ణయాన్ని వెనక్కితీసుకోవాలి'

మహబూబాబాద్‌ఎడ్యుకేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుదల నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ యూనియన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్‌లోని సంఘం భవనంలో మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంచాలనే నిర్ణయం ఎంతోమంది నిరుద్యోగులను నిరుత్సాహానికి గురిచేస్తుందన్నారు. సంవత్సరాల తరబడి ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం కూడా కొనసాగించడం అనైతికమన్నారు. సామర్థ్యాలు తగ్గిన ఉద్యోగులతో పనిచేయించడం సరియైనది కాదన్నారు. పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బిల్లులు చెల్లించలేక ఈ నిర్ణయం తీసుకోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు పెంపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో చుంచు శ్రీశైలం, రాచకొండ ఉపేందర్, రామలింగారెడ్డి, మోహన్, మంగీలాల్, ప్రకాష్, రఫిక్, రవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటినుంచి వైకుంఠ ఏకాదశి, భోగి కల్యాణోత్సవాలు

గూడూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మదనాపురంలో శుక్రవారం (నేటి) నుంచి ధనుర్మాస వ్రత ప్రయుక్త వైకుంఠ ఏకాదశి భోగి కల్యాణోత్సవం వేడుకలను నిర్వహించనున్నట్లు శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవాలయం వ్యవస్థాపకులు లింగాల రాధిక-సుధీర్‌రెడ్డి తెలిపారు. మదనాపురంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సర పుష్యశుద్ధ ఏకాదశి శుక్రవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి ఉత్తరద్వార దర్శనం, విశేష అర్చన కైంకర్యములు, తీర్థగోష్టి నిర్వహిస్తామన్నారు. ఈనెల 13న సోమవారం భోగి సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీగోదారంగనాథుల కల్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించాలి

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని నూకల రాంచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి సహకరించాలని ప్రిన్సిపాల్ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. స్థానిక కళాశాలలో గురువారం కళాశాల ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ (సీపీడీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గతంలో ఏ విధంగానైతే కళాశాల అభివృద్ధికి సహాయసహకారాలు అందించాలని కోరారు. కమిటీ బాధ్యులు మునిసిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, సుధాఅర్జున్ రెడ్డి, రంగారెడ్డి, సాదుల శ్రీనివాస్, డాక్టర్ జగదీశ్వర్, కర్పూరపు గోపి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెనూను కచ్చితంగా అమలు చేయాలి: అదనపు కలెక్టర్

మరిపెడ, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూను గురుకుల స్కూల్స్, హాస్టల్స్‌లో ఖచ్చితంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ మరిపెడ మునిసిపల్ కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్, జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాస్‌రూమ్స్, స్టడీ రూమ్, కిచెన్‌గది, టాయిలెట్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాటర్ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేయాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. మానసిక వికాస, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలన్నారు. స్కూల్స్ ప్రిన్సిపాల్స్, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సహకార సంఘాల బలోపేతంతో ఆర్థికాభివృద్ధి

(3వ తరువాయి)

తనిఖీలు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మచారి, అధికారులు రవీందర్‌రెడ్డి,జైపాల్‌రెడ్డి, తిరుపతిరావు, నర్సింహాస్వామి, పవన్‌కుమార్‌పాల్గొన్నారు.

టీజీవో క్యాలెండర్ ఆవిష్కరణ..

జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను అద్వైత్‌కుమార్‌సింగ్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో సంఘం నేతలు మహ్మద్ రఫీ, కొప్పు ప్రసాద్, పురుషోత్తం, సత్యనారాయణ, శ్రీనివాస్, సురేష్, రాజ్‌కుమార్, హరిప్రసాద్, నిలోఫర్ హష్మీ, సదానందం, తిరుపతిరెడ్డి, ప్రియదర్శిని, నరేష్, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి : రైతుసంఘం


సమావేశంలో మాట్లాడుతున్న శోభన్

కురవి, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : రైతాంగానికి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. కురవిలోని సుందరయ్యభవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి వల్ల 14 లక్షల మంది రైతులు రెవెన్యూ తప్పుల మూలంగా పాస్‌పుస్తకాలు పొందలేకపోయారన్నారు. రాష్ట్రంలో 16 లక్షల కౌలు రైతులు, మరో 6 లక్షల మంది సాగుదారులు పట్టాపాస్‌పుస్తకాలు లేకుండా సాగు చేస్తున్నారన్నారు. వీరికి సాగుహక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా డబ్బులు తక్షణమే రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. గునిగంటి రాజన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి శెట్టి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నల్లపు సుధాకర్, బొబ్బ వెంకట్‌రెడ్డి, ఎన్.మధు, మూర్తినేని పాపారావు, బుజ్జి, కొత్త వెంకట్‌రెడ్డి, పి.పుల్లయ్య, జలేందర్, రమేష్, మల్లయ్య, లక్ష్మి పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈ కుర్చీకి వినతిపత్రం ఇచ్చిన రైతులు

నెల్లికుదురు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ శాఖ అధికారులు సమస్యలను పరిష్కరించడంలేదని రత్తిరాంతండాకు చెందిన రైతులు గురువారం విద్యుత్ ఏఈ కుర్చీకి వినతిపత్రం ఇచ్చి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగులోత్ భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ రత్తిరాంతండాకు వ్యవసాయ బావులకు విద్యుత్ స్తంభాలు వేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని పలుమార్లు 'పొలంబడి' కార్యక్రమంలో దరఖాస్తు చేసినప్పటికీ వేయడంలేదన్నారు. విద్యుత్ అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్నారని, ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.


ఏఈ కుర్చీకి వినతిపత్రం ఇస్తున్న రత్తిరాంతండా రైతులు

బాధిత కుటుంబానికి రెడ్యా పరామర్శ

డోర్నకల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : బొడ్రాయితండాకు చెందిన రాజుసాధు సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్.రెడ్యానాయక్ గురువారం రాజుసాధు స్వగృహానికి వచ్చి పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ గమ్మిరాజు, తేజావత్ భాస్కర్, రాజునాయక్, చందాలు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

• సీపీఎం జిల్లా నాయకుడు శ్రీనివాస్


ఆందోళన చేస్తున్న సీపీఎం కార్యకర్తలు

గార్ల జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఎం జిల్లా నాయకుడు కందునూరి శ్రీనివాస్ విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయాలని కోరుతూ గురువారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఎంపీడీవో మంగమ్మకు వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, వంగూరి పెద్ద వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరరావు, అంబటి వీరస్వామి, మౌలానా, జక్క సత్యం, కైబాబు, వి.కొండయ్య, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

తొర్రూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : వ్యాధులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ అన్నారు. గురువారం ఛాంబర్ కార్యాలయంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించి ఆయన మాట్లాడారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఛాంబర్ సభ్యులకు ఉచితంగా వైద్యసేవలు అందించేందుకు శరత్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందుల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్లు అవసరం ఉన్న వారికి ఆస్పత్రికి సిఫారసు చేయడం జరిగిందని, ఛాంబర్ ఆధ్వర్యంలో సభ్యులతో పాటు ప్రజలకు అవసరమయ్యే సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సభ్యులు హీరాధర్, ఇమ్మడి రాంబాబు, దేవేందర్, శ్రీనివాస్, వైద్యులు అలేఖ్య, లింగం, కల్పన, అమూల్య తదితరులు ఉన్నారు.

'ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి'

మహబూబాబాద్ టౌన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపర్చిన విధంగా చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తప్పెట్ల స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. మహబూబాబాద్ పెరుమాండ్ల జగన్నాథం భవన్‌లో కేవీపీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని జిల్లా కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన స్కైలాబ్‌బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు దళితుల కిచ్చిన హామీలను అమలు చేయాలని, దళితవాడల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని చెప్పారు. తుక్కుగూడ పాఠశాలలో దళిత హెచ్‌ఎంపై దాడిచేసిన వీహెచ్‌పీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్ కార్యకర్తలను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. చీపిరి యాకయ్య, మందుల మహేందర్, పులిపాక నాగరాజు, జి.సంతోష్, చేపూరి గణేష్, మచ్చ వెంకన్న, పూల దేవేందర్ పాల్గొన్నారు.

దొంగతనాల పట్ల జాగ్రత్తలపై అవగాహన


పట్టణంలో ఆటోకు ఫ్లెక్సీ, మైక్‌తో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మహబూబాబాద్ రూరల్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలో దొంగతనాలపై మహబూబాబాద్ టౌన్ ఆధ్వర్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటోకు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి వినూత్నంగా మైక్‌ద్వారా అప్రమత్తంగా ఉండాలంటూ ప్రచారం చేపట్టారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఆయా ఇండ్లల్లో చోరీలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మైక్ ద్వారా వినిపిస్తూ పట్టణ పురవీధులు, కాలనీల్లో ప్రచారం చేపట్టి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

టీచర్ల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ కృషి

పెద్దవంగర, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం కృషి చేస్తోందని మండల అధ్యక్షుడు ఎర్ర వెంకన్న అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో ఎంఈవో బుధరాపు శ్రీనివాస్ అధ్యక్షతన యూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీపీటీఎఫ్ పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు చంద్రగిరి ప్రభాకర్, రాజలింగం, సదయ్య, శ్రీధర్, స్రవంతి, సైదమ్మ, రాజుకుమార్, తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మార్సీలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

● మరిపెడ, (ఆంధ్రజ్యోతి) : టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం జిల్లా కార్యదర్శి జనార్దనాచారి ఎస్సీ గురుకుల ప్రిన్సిపాల్ దయాకర్, సీతారాంపూర్ స్కూల్ హెచ్ఎం రామచంద్రుతో కలిసి సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి చేసిన కృషిని గుర్తు చేశారు. మరిపెడ మండల బాధ్యులు లింగానాయక్, శ్రీనివాస్‌రావు, దేవుల, నెహ్రూ, కల్యాణి, యాకయ్య, ప్రసాదరావు, మధుకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు జిల్లా విద్యార్థులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి ఇన్‌స్పైర్ పోటీలకు జిల్లా విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు గురువారం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పోలేపల్లిలో ఈనెల 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ పోటీల్లో పెద్దవంగర మండలం మహాత్మాజ్యోతిబా పూలె గురుకుల పాఠశాల విద్యార్థి దినేష్ ప్రదర్శించిన బైక్ థెఫ్ట్ ప్రివెంటింగ్ అలార్మ్ జాతీయస్థాయి ఎంపికైనట్లు తెలిపారు. రాష్ట్ర స్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా కేంద్రంలోని ఏకశిలాహైస్కూల్ విద్యార్థి శ్రీకారన్‌రెడ్డి జూనియర్స్ విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో కూడా రాణించి, జిల్లా పేరును దేశస్థాయిలో నిలుపుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. గైడ్ టీచర్లు కరుణాకర్, వి.గురునాథరావును అభినందించారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి

చిన్నగూడూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి) : మండలం కేంద్రంలో అయ్యప్ప మాలదారుల ఇరుముడి మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. మాలధారులు బంధువులతో చిన్నగూడూరు గ్రామంలోని శివాలయంలో పండుగ వాతావరణం నెలకొంది. స్వాములు 41రోజులు దీక్షచేసి గురుస్వాముల ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల్లై జ్యోతి దర్శనానికి బయలుదేరి వెళ్లారు. అయ్యప్ప స్వాములు ఉపేందర్, శివయ్య, నవీన్, మధు, నాగన్న, సాయి పాల్గొన్నారు.

WALK - IN - INTERVIEW
ఆంధ్రజ్యోతి దినపత్రికలో పనిచేయుటకు నిరుద్యోగ యువకులకోసం ఈ క్రింది ఉద్యోగ అవకాశాలు కలవు. కాబట్టి అర్హత కలవారు ఇంటర్వ్యూలకు హాజరుకాగలరు.
ఆంధ్రజ్యోతి
అసిస్టెంట్ సర్క్యులేషన్ ఆఫీసర్ (ACO)
భద్రాచలం
డివిజన్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ (SR's)
అశ్వారావుపేట, కల్లూరు, మధిర, పాల్వంచ
అభ్యర్థి తన డివిజన్ పరిధిలోని ఏజెంట్లను, సేల్స్ టీమ్‌ను కో-ఆర్డినేషన్ చేస్తూ మంచి రిజల్ట్ వచ్చేవిధంగా పని చేయవలసి ఉంటుంది. అభ్యర్థి కనీస అర్హత ఇంటర్ మరియు సేల్స్ రంగంపై ఆసక్తి కలిగి ఉండవలెను. అర్హత, అనుభవాన్ని బట్టి వేతనం నిర్ణయించబడును.
పై అర్హతలు గల అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు
ఇంటర్వ్యూ తేది: 11-01-2025 ఉ॥ 10:00 నుండి మ॥ 2 గంటలు వరకు
ఇంటర్వ్యూ స్థలము : డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి కార్యాలయం.
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్స్ నెం: 112,
ఇండస్ట్రియల్ ఏరియా ఖానాపురం హావేలి,
శ్రీ అభయ వేంకటేశ్వరస్వామి గుడి రోడ్డు, ఖమ్మం
సెల్: 9985411350

సదా మీ సేవలో
దమ్మున్న వార్తలతో అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు, పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు.
బ్రాంచ్ మేనేజర్ ఖమ్మం
మహబూబాబాద్ (ఏ.సీ.ఓ) 9985432327
మహబూబాబాద్ (ఎస్.ఆర్) 9491825628
తొర్రూర్. (ఎస్.ఆర్) 8500585626
డిప్యూటి సర్క్యులేషన్ మేనేజర్, ఖమ్మం 9985411350